# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 10 నవంబర్ 2023


## ఆర్‌టిపిపికి ఎంవిఆర్ పేరు

### ప్రభుత్వం ఉత్తర్వులు

**రాజంపేట అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్త**

జిల్లాలోని రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్‌టిటిపి )కి స్వర్గీయ ఎం వి రమణారెడ్డి పేరు పెడుతూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ సమస్యలపై, సాగునీటి ప్రాజెక్టుల కోసం అలుపెరగని ఎంవి రమణారెడ్డి ఉద్యమాలు చేశారు. సీమ సమస్యలపై గళం విప్పిన ప్రజా ప్రతినిధుల్లో ప్రొద్దుటూరుకు చెందిన ఎం వి రమణారెడ్డి ఒకరు. సీమ సమస్యల పై ఎన్నో రచనలు చేసి ప్రజలలో అవగాహన పెంచారు. రాయలసీమ ఉద్యమ నేతగా, రాజకీయ ప్రతినిధిగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞను కనబరిచిన ఎం.వి.ఆర్ ఇటీవలే మరణించారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఆయన పేరును రాయలసీమ వాదులు పోరాడి సాధించుకున్న ఆర్‌టిటిపికి పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ఈరోజు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ జివొ24ఉత్తర్వులు జారీ చేసారు. ఆర్‌టిటిపి ఇకపై డాక్టర్ ఎంవిఆర్ ఆర్టి పిపిగా మారి పోయింది. ఆర్టీపిపికి ఎంవిఆర్ పేరు పెట్టడం పట్ల పొద్దుటూరులోనే కాకుండా రాయలసీమ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గృహ నిర్బంధంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిన్నమండెం, నవంబర్ 9(ప్రభాతవార్త):**


మండిపల్లి ఇంటి వద్ద పోలీసు పహారా


మీడియాతో మాట్లాడుతున్న మండిపల్లి రాంప్రసాద్

గురువారం రోజు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాయ చోటిలో నెలకొన్న ప్రజా సమస్యలు రైతు సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వాలని బయలుదేరిన రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహ నిర్బం ధం చేశారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఫోన్లో ఇక్కడ నెలకొన్న పరిస్థితుల గురించి చర్చించి అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్బంధంలో ఉన్న రాంప్రసాద్‌రెడ్డి కోసం నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆ ఇంటి వద్ద కార్యకర్తలు, అభిమానులతో కలిసి బైఠాయించి నిర సన తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మద్యం మాఫియా

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**కడప కార్పొరేషన్, నవంబరు 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. మద్యం మాఫియా జరుగుతోంది. నాసిరకం మద్యం సేవించడం కారణంగా రాష్ట్రంలో మూడులక్షల మరణాలు సంభవిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధ మరణాల మాదిరిగా మద్యం మరణాలు ఏపీలో మద్యం మరణాలు ఉన్నాయని, జగన్ ప్రభుత్వం కారణంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. ఉగ్రవాదులకన్నా ఏపీ రాష్ట్రంలో మద్యం మాఫియా ప్రమాదకరంగా మారిందని విమర్శించారు. నదుల నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి కడప నగరంలో పర్యటించారు. ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నేత సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, బొమ్మన విజయ్, పవన్‌లతో కలిసి పురంధేశ్వరి కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కును సందర్శించారు. అక్కడ డిక్సన్ కంపెనీ ప్రతినిధులతో ముచ్చటించారు. సీసీ కెమెరాల తయారీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.

**ఉగ్రవాదం కన్నా ప్రమాదకరంగా మద్యం మరణాలు**

**- మోదీ పాలనలో దేశం అభివృద్ధి..**

అక్కడి నుంచి తిరిగి వల్లూరు మార్గంలోని పంట పొలాలను పర్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని కొనియాడారు. రాష్ట్రంలో 13 జాతీయ రహదారులను రూ.4900 కోట్లతో నిర్మిస్తుందని రూ.800 కోట్లతో మైదుకూరు, ప్రొద్దుటూరు రహదారి రూ.1500 కోట్లతో బెంగళూరు రహదారి, కడప, రాయచోటి నాలుగు వరసల రహదారులు కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. 1997 పీవీ నరసింహారావు హయాంలో మొదలై పెండింగ్‌లో ఉన్న కృష్ణపట్నం పోర్టును రూ.800 కోట్లతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. పేదలకు ఐదు కిలోల ఉచితంగా బియ్యం అందిస్తోందని దీన్ని మరో ఐదేళ్లు పొడిగించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పర్యటనలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో కార్యకర్తలతో ముచ్చటించడానికి వచ్చినట్లు తెలిపారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశీర్వాదం తనకి ఎప్పుడు ఉంటుందన్నారు. ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ కరువు మండలాలను జగన్ సర్కార్ ప్రకటించ లేదన్నారు. కరవు మండలాలను ప్రకటించి ఉంటే కేంద్రం రైతన్నలను ఆదుకునే దన్నారు. ఏపీ క్యాబినెట్‌లో రైతుల గురించి వారు పండించే పంటల గురించి చర్చ జరగలేదన్నారు. కేవలం రాజకీయాలపై చర్చించారని విమర్శిం చారు. కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, బొమ్మనా విజయ్, పవన్, శ్రీనాథ్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణరావు, హరినారాయణ, కల్యాణ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం


ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌ఖాన్, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీషా, అధికారులు


శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియాఖానమ్ కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 9, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సుద్దలవాండ్లపల్లె రోడ్డు నందు ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ నందు ఘన స్వాగతం లభించింది. గురువారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కడప ఎయిర్ పోర్టు నుంచి రాయచోటి పట్టణంలోని సుద్దలవాండ్లపల్లె రోడ్డు నందు ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు మధ్యాహ్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్జీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, జిల్లా కలెక్టరు గిరీష పీఎస్, ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి ఆర్డీవో రంగస్వామి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# దేశానికే ఆదర్శం పులివెందుల పట్టణం

### - రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

### - రూ.64.54కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు.. శంఖుస్థాపనలు





**పులివెందుల, నవంబర్ 9, ప్రభాతవార్త**

వైకాపా ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలలో పులివెందుల పట్టణంలో జరిగిన అభివృద్ధి దేశానికే ఆదర్శమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమే పులివెందుల పట్టణం అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం పులివెందులకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీలో రూ.64.54కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నుండి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.30గంటలకు పులివెందుల బాకరాపురంలో హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పూర్తయిన పనులను ప్రారంభించారు.

**పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం**

బాకరాపురం రింగ్‌రోడ్డులో 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.4.54కోట్ల వ్యయంతో నూతనంగా, అద్భుతంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శించారు. ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని ముఖ్యమంత్రి దర్శించుకుని ప్రత్యేక పూలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**- వ్యవసాయ, ఉద్యాన కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి :**

పులివెందులలో రూ.9.96కోట్ల పాడా నిధులతో ఏపీకార్ల్‌లో నిర్మించిన వ్యవసాయ, ఉద్యానశాఖ కళాశాలలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కళాశాల ఏర్పాటుతో బీఎస్సీ వ్యవసాయం 60సీట్లు, ఉద్యాన కళాశాలకు సంబంధించి 61సీట్లు అందుబాటులోకి వచ్చాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు.

**- ప్రపంచానికే తలమానికం అయ్యేలా పరిశోధనలు సాగాలి :**

ఏపీకార్ల్‌లో రూ.11కోట్ల వ్యయంతో నిర్మించిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్ లాబొరేటరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. పాల ఉత్పత్తులు, కల్తీని తనిఖీ చేయడం, నాణ్యతా పరీక్ష, డయాగ్నస్టిక్ సేవలు, నిర్దిష్ట వ్యాధికారక క్రిముల ఉత్పత్తులను పరీక్షించడం, టెక్నో కమర్షియల్ మార్గాలల్లో అమలు చేయడం, ఆహారధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుల నమూనాలను, ఫార్మా అప్లికేషన్ల పరీక్షల నిర్వహణ వాటిపై పరిశోధనలు చేయడం జరుగుతుందని సీఎంకి అధికారులు వివరించారు. ఇక్కడ జరిగే పరిశోధనలు ప్రపంచానికే తలమానికంగా మారా లని సీఎం జగన్ అధికారులకు సూచించారు.

**- శిల్పారామం ద్వారా ఆహ్లాదకర వాతావరణం :**

పులివెందుల వాసులకు అత్యంత ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణం శిల్పారామం ద్వారా అందుబాటులోకి వచ్చాయని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 38 ఎకరాలలో రూ.14.04కోట్లతో నిర్మించిన శిల్పారామంలో ఫేస్ లిఫ్టింగ్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. 10 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్ వివరాల గురించి తెలుసుకున్నారు. మ్యూజికల్ వాటర్‌ఫౌంటెన్ విత్ గ్యాలరీ, హిల్‌టాప్ టవర్ విత్ 16.5అడుగుల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం, హిల్‌టాప్ పార్టీజోన్, జిప్‌లైన్, బోటింగ్ ఐలాండ్ పార్టీ జోన్, ఛైల్డ్ ప్లేజోన్, వాటర్‌ఫాల్, ఫుడ్‌కోర్టు, ఆర్టిసన్స్‌స్టాల్స్‌తో పాటు ఐదు అడుగుల దివంగత వైఎస్ఆర్ కూర్చున్న విగ్రహంతో ఆకట్టుకునే ఎంట్రీ ప్లాజా, సీసీ రోడ్లు, పార్కింగ్ ఏరియా, ఆహ్లాదకరమైన గ్రీనరీ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. శిల్పారామానికి విచ్చేసిన సీఎంకు సాంప్రదాయ పద్దతిలో అధికారులు స్వాగతం పలికారు. చేతివృత్తులతో తయారైన జూట్ బ్యాగులు, కలంకారి పెయింటింగ్స్, మిల్లెట్స్, కలంకారి చీరలు, ఆకట్టుకునే సాంప్రదాయ అభరణాలు కళ్లకు మిరమిట్లు గొలిపేలా ప్రదర్శించారు. అనంతరం హిల్‌టాప్‌పైన దివంగత వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ నుంచే శిల్పారామం వ్యూ పాయింట్‌ను పరిశీలించారు. మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్‌ను ప్రదర్శించగా సీఎం వీక్షించారు. అనంతరం అధికారులతో సీఎం గ్రూప్‌ఫోటో దిగారు.

**- శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల 59వ బ్రాంచ్‌కు శంఖుస్థాపన**

ఢిల్లీకి చెందిన శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల 59వ బ్రాంచికి పులివెందులలో గువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. మొత్తం రూ.60కోట్ల అంచనా వ్యయంతో పాఠశాల ఏర్పాటు చేస్తుండగా మొదటి దశలో రూ.25కోట్లతో, రెండో దశలో రూ.35కోట్లు పాఠశాల నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు. ఇందులో కేజీ నుండి 12వ తరగతి వరకు ఉండగా వసతిగృహం, ఇండోర్, ఔట్‌డోర్ క్రీడా మైదానాలు, డైనింగ్ హాల్, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్, మ్యాథ్స్ ల్యాబ్స్, యాక్టివిటీ రూమ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌రూమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్, తదితర నిర్మాణాలు చేయనున్నారు.

**- ఆదిత్యబిర్లా యూనిట్‌ను సందర్శించిన సీఎం**

పులివెందులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ఆదిత్యబిర్లా గార్మెంట్స్‌ను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సందర్శించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 500మందికి ఉద్యోగ అవకాశాలు రావడం సంతోషం అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో సీఎం కాసేపు ముచ్చటించారు. సిబ్బందితో గార్మెంట్స్ ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నీ జిల్లా కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థకౌశల్, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, ట్రైనీ కలెక్టరు మౌర్య భరద్వాజ్, డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి, ఆర్డీవోల పర్యవేక్షణలో ఎలాంటి అవాంతరాలు కలగకుండా పర వ్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ధనుంజయ, పులివెందుల ఓఎస్డీ అనీల్ కుమార్‌రెడ్డి, పులివెందుల ఆర్డీవో వెంకటేషులు, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**ఇడుపులపాయకు చేరుకున్న సీఎం**

పులివెందుల పర్యటనను ముగించుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం హెలికాప్టర్ ద్వారా ఇడుపులపాయకు చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం ఇక్కడ నూతనంగా నిర్మించిన పోలీసు స్టేషన్‌ను ఆయన ప్రారంభించనున్నారు. అలాగే వేముల మండల నాయకులతో సమావేశం కానున్నారు.

# రాయచోటి అభివృద్ధిని పట్టించుకోని సీఎం జగన్

### - మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఘాటు విమర్శ

**రాయచోటి, నవంబరు 9, ప్రభాతవార్త:**



రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిపై రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సవతి తల్లి ప్రేమ ఉందని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. పట్టణంలోని బోస్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటికి విచ్చేసిన రాష్ట్ర సీఎం జగన్ రావడం, పోవడం తప్ప అభివృద్ధి సమీక్షా సమావేశం కానీ అభివృద్ధి కార్యక్రమాల్లో కానీ పాల్గొనకుండా వివాహాలకు హాజరై అలా వెళ్లిపోవడం పట్ల రాయచోటి నియోజకవర్గం ప్రజలు అసహనం వ్యక్తం చేసినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల కిందట రాయచోటి పట్టణానికి అన్ని రకాల అభివృద్ధి కార్య క్రమాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించి శిలాఫలకాలు వేసిన సీఎం ప్రస్తుతం పట్టించుకోకపోవడం చాలా పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం జరిగాయని రమేష్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని రకాల అక్రమాలు వైసీపీ నాయకులు చేస్తున్నారని ముఖ్యంగా అసైన్ మెంట్ కమిటీలో అనర్హుల పేర్లను చేర్చి డికేటీ భూములు తీసుకుం టున్నా రని ఆరోపించారు. ఎక్కడ చూసినా ఇసుక, మట్టి, మైనింగ్, అక్రమ లిక్కర్ వ్యాపా రాలు జోరుగా సాగుతున్నట్లు పేర్కొన్నారు. రాయచోటి మైనార్టీలకు ఈ ప్రభుత్వం అనేక ఆశలు చూపిస్తూ అభివృద్ధి చేసి శూన్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అత్యధిక మెజార్టీతో గెలుసుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంబేపల్లె జడ్పీటీసీ మాజీ సభ్యుడు నరసారెడ్డి, రాయ చోటి రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, తెదేపానాయకులు పాల్గొన్నారు.







**జగన్ నకిలీ జాబ్ క్యాలెండర్‌పై టిడిపి నిరసన**

2లో


# పట్టణాల సుందరీకరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ





**కడప నవంబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసేందుకు పనులు జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. కడప కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఉదయం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అంబేద్కర్ సర్కిల్, అన్నమయ్య సర్కిల్, మాసంపేట సర్కిల్, అక్కయ్య పల్లి ప్లాజా, అక్కయ్య పల్లి పార్క్, భగత్ సింగ్ పార్క్, ఈట్ స్ట్రీట్ లను మంత్రి పరిశీలించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ పట్టణాల్లో విశాలమైన రోడ్లు పార్కులు నీటి సరఫరా ఏర్పాట్లు చేపడుతూ అన్ని హంగులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. విశాలమైన రోడ్ల కోసం విస్తరణ చేపడుతూ ప్రజలకు నష్టం జరిగిన చోట నష్టపరిహారం అందించడం లోనూ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. పట్టణంలో ఖాళీ ప్రదేశాల్లో పార్కులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ సెలవు దినాల్లో కుటుం బ సభ్యులంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా గడిపేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 17 కార్పొరేషన్ల పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. 20కి పైగా ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలకు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని చర్యలు చేపట్టా మని చెప్పారు. అనంతరం శ్రీకృష్ణ టెంపుల్ ను సందర్శించారు. ఆయనతో పాటు కమిషనర్ జీ. సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్ సురేష్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## సీఎంను కలిసిన రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్



**కలికిరి, నవంబరు 9, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఆయన కుమారుడు కలికిరి మండలం సహకార బ్యాంక్ ఛైర్మన్ నల్లారి శ్రీకర్‌రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటికి ఓ వివాహ వేడుకకు విచ్చేసిన సీఎంను మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికినట్లు పేర్కొన్నారు. వారి వెంట వైసీపీ సీనియర్ నాయకులు ఎం.మల్లికార్జున, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.

## పీఎంకేఎస్‌కే పథకం రైతులకు ఓ వరం

– ఏవో రమణ కుమార్

తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంకేఎస్‌కే పథకంలో సబ్సిడీ ఎరువులు రైతులకు ఓ వరం లాంటిదని వ్యవసాయాధికారి రమణకుమార్ తెలిపారు. గురువారం తంబళ్లపల్లె మండల కేంద్రంలోని 3 పీఎంకేఎస్‌వై (ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం) కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లెలో శివశక్తి ఫర్టిలైజర్స్, మల్లికార్జున ఫర్టిలైజర్స్, సీఏఎల్ ఎరువుల దుకాణాలను పీఎంకేఎస్‌కే పథకానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ దుకాణాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి దిగుమతి అయ్యే పలు రకాల సబ్సిడీ ఎరువులను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఎరువులు గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున సబ్సిడీ లభించడమే కాక ఎరువులు సైతం నాణ్యతాలోపం లేకుండా ఉండడం విశేషమన్నారు. ఎరువులతో పాటు యూరియా, పొటాషియం, పలు మేలు రకాల ఎరువులు లభ్యమవుతాయన్నారు. ఈ ఎరువులకు వివిధ రకాలలో సబ్సిడీ ఉంటుందని తద్వారా మంచి దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సురేష్, మల్లీశ్వరి, శివశక్తి అధినేత మల్లికారఉ్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ అమ్మవారికి మంగళ సూత్రాలు వితరణ

పీలేరు, నవంబరు 09 ప్రభాతవార్తః



శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ దేవాలయం ఆవరణంలో వెలసిన శ్రీఐశ్వర్య మహాలక్ష్మీ అమ్మవారికి స్థానిక స్వర్ణ ఎంటర్‌ప్రైజెస్ యజమాని లక్ష్మీనరసింహశెట్టి కుటుంబ సభ్యులు గురువారం అమ్మవారికి రెండు మంగళ సూత్రాలను వితరణచేశారు. సుమారు విలువ రూ.6750లు ఉంటుందని తెలిపారు. ఈమంగళ సూత్రాలను ఆలయ చైర్మన్ మాధవరం భాస్కర్‌రెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో పూజారి ఆంజినేయులు భక్తులు పాల్గొన్నారు.

## గర్నిమిట్ట వైద్యురాలిగా బాధ్యతలు స్వీకరణ

కేవి.పల్లె, నవంబరు 09 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ నందు వైద్యురాలిగా అర్చన గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు వైద్యాధికారి రేష్మ తెలియజేశారు. గతంలో ఇక్కడ ఉన్న శ్యామల ఉన్నత విద్య కోసం వెళ్లగా ఆమె స్థానంలో రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ అర్చనను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా వైద్యురాలు అర్చన మాట్లాడుతూ పేదలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించేందుకు శాయశక్తులా కషిచేస్తానని విధి నిర్వహణలో సిబ్బంది సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంటు గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మండల కౌన్సిల్ సమావేశం

కేవి.పల్లె, నవంబరు 09 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె జి.కొత్తపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరనంలో కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కోశాధికారిగా చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సమావేశ ఎన్నికకు జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల గౌరవాధ్యక్షులుగా విజయకుమార్‌రెడ్డి, అధ్యక్షులుగా వెంకటరమణ, సహాధ్యక్షులుగా పీరయ్య, మహిళా సహదక్షురాలుగా కుమారి, ప్రధాన కార్యదర్శిగా అనిరుద్రయ్య, ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు జి.రాధాకష్ణ, అక్రమ్‌బాషా, ఈశ్వర్, మహేంద్ర, రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ విద్యార్థులకు పుస్తకసామగ్రి వితరణ

తహశీల్దారు ధనుంజయులు

పీలేరు, నవంబరు 09 ప్రభాతవార్తః



పీలేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటైన అనంతం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లెల జాకీర్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రాజును ఎన్నుకోవడం జరిగింది. మీడియా మిత్రులు తమ సొంతనిదులతో స్థానిక కోటపల్లె గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్షాసామగ్రిని అందజేశారు. ఈసందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ అక్షరాలనే నమ్ముకుని బ్రతుకుతున్న పాత్రికేయులు అక్షరవ్యాప్తికి ఏదైనా చేస్తే బాగుంటుందని కమిటీలో ప్రతిపాదించి ఆమేరకు పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్తినిలకు విద్యాసామగ్రిని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దారు ధనుంజయులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలన్నారు. మరెన్నో ఉన్నత చదువులు చదివి కెజీబీవీ స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువుకు అంతం లేదని మీరు బాగా చదివి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థినీలకు విద్యాసామగ్రిని అందజేశారు. ముందుగా జర్నలిస్టులకు రాష్ట్ర సీఎం 3 సెంట్లు వంతున ఇంటి స్థలాలు కేటాయించనున్నట్లు చేసిన ప్రకటనను స్వాగతిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మీడియా మిత్రులు పాలాభిషేకం చేవారు. ఈ కార్యక్రమంలో ప్రన్సిపాల్ అన్నపూర్ణ, సీనియర్ పాత్రికేయులు పఠాన్‌జాకీర్, పాఠశాల సిబ్బంది, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత వాహనాలు స్వాధీనం

మదనపల్లెక్రైం, నవంబర్ 9 ప్రభాతవార్త :



మదనపల్లె ఎస్ఈబి పోలీసులు అక్రమంగా ఆటో లో తరలిస్తున్న 672 కర్నాట క మద్యం ప్యాకెట్లు, ఆటోను సీజ్ చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కమల్ ఆదేశాల మేరకు ఎస్ఈబి పోలీసులు నిమ్మనల్లె మండలం ముష్టూరుక్రాస్ వద్ద ఆటోలో తరలిస్తున్న అక్రమ మద్యంను పట్టుకొని ఆటోతో పాటు మద్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు. పుంగనూరుకు చెందిన ఆటోడ్రైవర్ సుబ్రమ ణ్యం(30) సారా తరలిస్తున్న వాల్మీకిపురంకు చెందిన మునిరెడ్డిన(49), నిమ్మనపల్లె వద్ద అమ్మకాలు సాగించే చంద్రశేఖర్‌లపై కేసు నమోదు చేశారు. అలాగే మదనపల్లె మండలంలో దాదినాయునితాండాకు చెందిన బుక్యాసురేష్‌నాయక్ అక్రమంగా మద్యం తరలిస్తుండడంతో అరెస్టు చేసి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడం జరిగింది. కోటావూరిపల్లెకు చెందిన బక్యారవినాయక్ నుంచి 20లీటర్లు, రవాణాకు ఉపయోగించిన ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొన్నారు. అదే విధంగా నారామాకులతాండాకు చెందిన దొరస్వామినాయక్(45) 60లీటర్లు నాటుసారాను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని వీరందరిపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. వీరందరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచడంతో రిమాండ్ విధించారు.

## చదువుకునే వయస్సులో వివాహాలు వద్దు

బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యం : తహశీల్దారు ధనుంజయులు

పీలేరు, నవంబరు 09 ప్రభాతవార్తః



ఆడబిడ్డలు పుస్తకం పట్టాల్సిన వయస్సులో పుస్తెలు కట్టించి బలిచేయవద్దని పీలేరు తహశీల్దారు ధనుంజయులు, ఎంపీడీఓ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డిలు తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏఎస్ఓ రామమోమన్ అధ్యక్షతన జరిగిన బాల్యవివాహాల నిర్మూలనా సదస్సుకు హాజరై బాల్యవివాహాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2006 బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి , బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి బాల్యవివాహాలు చేస్తే జరిగే అనర్థాలు, నష్టాలు సమస్యలు గురించి అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు వివరించారు. 18 ఏళ్ల నిండిన బాలికలు 21 సంవత్సరాలులోపు వయస్సు ఉన్న బాలురలకు వివాహం చేయడం, అసాంఘిక చర్య అని , అది చట్టరీత్యానేరమని తెలియజేశారు. అలా వివాహం జరిపి తల్లిదండ్రులు, పెద్దలు వివాహం చేసిన పురోహితుడు, వివాహ కార్యక్రమంలో పాల్గొని బంధువులు కూడా శిక్షార్హులన్నారు. అలాంటి వారికి రూ.2లక్షలు జరిమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారాన్ని 1098,181, 112, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్‌చేసి తెలియజేయాలని కోరారు. బాల్య వివాహాల వల్ల పిల్లల మానసిక, శారీరక సమస్యలతో పాటు కుటుంబాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం వల్ల మాత మరణాలు శిశు మరణాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కావున బాల్య వివాహాలు చేయకుండా వారు బాగా చదువుకుని ఉన్నతమైన జీవితాన్ని అనుభవించే అవకాశం వారికి కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిసత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ షఫీ, తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్‌నాయక్, ఎంఈఓ పద్మావతి, ఏఓ రమాదేవి, ఇరిగేషన్ ఏఈ యతిరాజులు, ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ సీడీపీఓ రాజమ్మ, సూపర్‌వైజర్ స్వరూప, లావణ్య, పంచాయతీ ఈవో రెడ్డి ప్రసాద్‌రెడ్డి, అంగన్‌వాడీ , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ల అసోసియేషన్ సమావేశం

పీలేరు, నవంబరు 09 ప్రభాతవార్తః

స్థానిక తిరుపతిరోడ్డు నందుగల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ హెచ్195 అనుబంధంతో పీలేరు మండల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా చంద్రమౌళి, గౌరవ సలహాదారుగా మహబూబ్‌బాషా, విశిష్ట గౌరవాధ్యక్షులుగా వెంకటరమణ, అధ్యక్షులుగా మహేష్ ఆచారి, ఉపాధ్యక్షులుగా చెంగయ్యచారి, ప్రధాన కార్యదర్శిగా రెడ్డెప్పఆ చారి, సంయుక్త కార్యదర్శిగా జాఫర్‌ఖాన్, కోశాధికారిగా పి.నాగేంద్రాచారి, కమిటీ మెంబర్లుగా నాగరాజాచారి, లక్ష్మణాచారి, సాయికష్ణ, ఓం ప్రకాష్, హరీష్, శివ ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్‌ఖాన్‌కు జాతీయ స్థాయి ఉర్దూ రతన్ అవార్డు

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పఠాన్ మహమ్మద్‌ఖాన్‌కు జాతీయస్థాయి ఉర్దూ రతన్ అవార్డు అందుకొన్నారు. గురువారం విశ్వకవి సారేజహాసే అచ్చా హిందూస్థాన్ హమారా గేయ రచయిత మహమ్మద్ ఇక్బాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని విశ్వవ్యాప్తంగా ఉర్దూ దినోత్సవాన్ని జరుపుకొంటారు. ఇందులో భాగంగానే నంద్యాల జిల్లా కేంద్రంలో కార్వాన్–ఏ–ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలో ఉర్దు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేస్తున్న పఠాన్ మహమ్మద్‌ఖాన్‌కు నంద్యాల మున్సిపల్ చైర్మెన్ మహబూబ్‌బీ, రాష్ట్ర ఉర్దూ అకాడమి మాజీ చైర్మెన్ ఎస్.మహమ్మద్‌నైమానా, సంస్థ ప్రతినిధులు ఆయనకు ఉర్దూరతన్ పురస్కారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సాహితివేత్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి పటిష్ట చర్యలు

పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్



మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాంతియాకుమారి, జిల్లా అధ్యక్షులు షేక్‌అల్లభక్షుల ఆధ్వర్యంలో రెడ్డిసాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, రిజ్వాన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటిపై ఇంటింటా కార్యక్రమం

మాజీ ఎమ్మెల్యే రమేష్

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త:



బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారింటి అనే కార్యక్రమంపై ఇంటింటా నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయం నందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టాత్మకంగా మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మ్యాన్‌పెస్టును ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు బాబు షూరిటి, భవిష్యత్తు గ్యారింటి ఇంటింటా నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు వేగవంతం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు సిద్దప్ప, మాజీ కౌన్సిలర్ బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామసముద్రంలో ఎమ్మెల్యే కొరముట్ల రాక

పుల్లంపేట, నవంబరు 9 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం గడప గడపకు పివిజిపల్లె సచివాలయ పరిధిలోని అనంతసముద్రం, రామసముద్రం, కొనెయ్యగారిపల్లె గ్రామ పంచాయతిల్లో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు గడప గడపకు కార్యక్రమంలో పాల్గొనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8.30 గంటలకు రామసముద్రంలోను, మధ్యాహ్నం 2 గంటలకు కొనెయ్యగారిపల్లె గ్రామ పంచాయతిల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి నాయకులు, ఎంపిపి, జడ్‌పిటిసి, జిల్లాస్థాయి నాయకులు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, పార్టీ అభిమానులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ విడుదల చేసిన ఆ ప్రకటనలో కోరారు.

## బస్సుయాత్ర స్థభాస్థలాన్ని పరిశీలించిన డిఎస్పి

ములకలచెరువు, నవంబర్ 9 ప్రభాతవార్త :



నేడు ములకలచెరువులో జరిగే వైఎస్ఆర్ సామాజిక సాధికారిక బస్సుయాత్ర సభాస్థలాన్ని గురువారం మదనపల్లె డిఎస్పి కేశప్ప పరిశీలించారు. మొదట బస్సుయాత్ర పిటిఎంలో ప్రారంభమై ములకలచెరవుఉ మూడు రోడ్లు కూడలిలో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. ఈ సభకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు డిఎస్పి తెలిపారు. ప్రయాణీకులకు ఇబ్బందులు కలగకుండా సత్యసాయిజిల్లా చీకటిమనపల్లె నుంచి ములకలచెరువు మండల, నాయినిచెరువుపల్లె మీదుగా బస్సులు వెళ్ళేందుకు చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. డిఎస్పి వెంట సిఐలు మధు, శివాంజనేయులు, ఎస్ఐ గాయత్రిలు కలరు.

## విద్యార్థులు న్యాయ సేవలపై అవగాహన పొందండి

తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:



విద్యార్థులు ఈ దశ నుంచి చట్టాలు, న్యాయ సేవలు, సత్ ప్రవర్తనపై అవగాహన పొందాలని తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జీ ఉమర్ ఫరూక్ ఉపదేశించారు. గురువారం స్థానిక గిరిజన గురుకులంలో జాతీయ న్యాయసేవల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాజిస్ట్రేట్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు విద్యతో పాటు సత్‌ప్రవర్తన, స్నేహబావం సహాయం చేసే గుణాలు అలవరుచుకోవాలన్నారు. నేటి తరం విద్యార్థులు చెడు అలవాట్ల జోలికి వెళ్లకుండా విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యతో పాటు క్రీడలు ముఖ్యమన్నారు. అనంతరం గిరిజన గురుకులంలోని విద్యార్థులకు సుమారు రూ.20వేల విలువైన క్రీడా జెర్సీలు, వాలీబాల్ మరియు నెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గఫార్ సాబ్, గిరిజన గురుకుల అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 11న జరిగే మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు అయ్యప్ప

రామసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :



ఈనెల 11న హైదరబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అయ్యప్ప ఆధ్వర్యంలో జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు తలపెట్టిన మాదిగ ఉపకులాల విశ్వరూప మహిసభకు ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిధిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మాదిగలు సభలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విశ్వనాథ్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు సుబ్బు, ప్రచార కార్యదర్శి వాసు, సుదాకర్, భాస్కర్, లక్ష్మీపతి, మణి,శివ, నారాయణఖాన్, బన్నీ పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారత్సవ పోస్టర్లు ఆవిష్కరణ

కురబలకోట, నవంబర్ 9 ప్రభాతవార్త :



56వ గ్రంధాలయ వారోత్సవ పోస్టర్లను గురువారం కురబలకోట సచివాలయంలో ఆవిస్కరించారు. ఈనెల 14 నుంచి 20వరకు గ్రంధాలయ వారోత్సవాలు స్థానిక గ్రంధాలయంలో నిర్వహించనున్నట్లు గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, వేల్ఫేర్‌అసిస్టెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా అయ్యప్ప ఉత్తరా నక్షత్ర పూజలు

రాజంపేట అర్బన్, నవంబరు 9 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం జాతీయ రహదారిపై మణికంఠనగర్‌లో గురువారం అయ్యప్పస్వామి ఉత్తరా నక్షత్ర పూజలు ఘనంగా జరిగాయి. అయ్యప్ప జన్మనక్షత్రం పురస్కరించుకుని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంచుట్టూ అయ్యప్ప పల్లకిసేవను ఘనంగా నిర్వహించారు. భక్తులకు పంచామృతాభిషేకాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి సత్యనారాయణ, దాము ఆచారి, పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## నేడు సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయండి

ములకలచెరువు, నవంబర్ 9 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన మొలకలచెరువులో నేడు జరిగే సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని జిల్లా వైసిపి కార్యవర్గ సభ్యులు రవీంద్రారెడ్డి, టంగుటూరి విశ్వనాథ్‌లు తెలిపారు. నియమోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ బస్సుయాత్ర కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజలకు క్షున్నంగా వివరిస్తారని తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, గ్రామాల నుంచి నాయకుల, కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు.

## సంక్షేమ పథకాలు జనన్నతో సాధ్యం

రామసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :



సంక్షేమ పథకాలు జగనన్నతో సాధ్యమంటూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగనన్నే అంటూ ఎంపిపి కుసుమ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలందరికి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించడం మనసున్న ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమైం దన్నారు. టిడిపి నాయకులు మాయమాటలను పెడచెవిన పెట్టాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు బాస్కర్‌గౌడు, దొడ్డిపల్లె ఆనంద్, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి,వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, డిటి శ్రీనివాసులు, గెవెన్న, గంగాధర్‌నాయుడు, రెడ్డప్పనాయుడు, తిమ్మయ్య, రాధారెడ్డి, మస్తాన్,సర్దార్‌బాషా పాల్గొన్నారు.

## బాపనయ్య కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించాలి

పోరుమామిళ్ల, నవంబర్9 ప్రభాతవార్త :



పోరుమామిళ్లలో రెవెన్యూ యంత్రాంగం ద్వారా వసతులు కోల్పోయిన గుంటూరు బాపనయ్య కాలనీ వాసులకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో పంచాయతీ రూరల్ డెవలప్‌మెంటు ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ఈ బాపనయ్య కాలనీ ఏర్పడి దాదాపు 15 సంవత్సరాలు అవుతోందని ఇక్కడి నిరుపేదలు బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, దాదాపు 200 కుటుంబాలు కలిగిన ఈ కాలనీలో కరెంటు మీటర్లు, బోరు కూడా ఉన్నాయన్నారు. ఇక్కడి కూలీలు పనులకు వెళ్లిన సమయంలో ఇక్కడకు చేరుకున్న రెవెన్యూ యంత్రాంగం వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారి ఇళ్లను డోజర్ ద్వారా కూల్చివేశారని, దీంతో రూ.70 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందన్నారు. రంగసముద్రం పంచాయతీలో ఉన్న ఓ కేటి భూములలో వెంచర్లు వేసి అమ్ముతున్నారని , రెవెన్యూ యంత్రాంగం వాటిని పట్టించుకోకుండా నిరుపేదల ఇండ్లను కూల్చేయం బాధాకరమన్నారు. తక్షణమే బాధితులకు మౌలిక వసతులు కల్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల కమిటి సభ్యులు గౌసియా బేగం, బీబీ మేరి, రవి, చిన్నయ్య, రమణయ్య, మాబు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసు చాటుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

– సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి సహాయం అందించిన జిల్లా కలెక్టర్

రాయచోటి రూరల్, నవంబరు 9, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన మంచి మనసు చాటుకున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పర్యటనలో భాగంగా రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం కుమారుడి రిసెప్షన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరైన సందర్భంగా తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు. అక్కిరెడ్డిపల్లె మండలం కేవీఎస్‌ఆర్‌పల్లి గ్రామానికి చెందిన 10 నెలల పాప నాగజ్యోతి తలసేమియా వ్యాధితో బాధపడుతోందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా సీఎం వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక మరియు ఇతర సహాయాలను అందించాలని కలెక్టరును ఆదేశించారు. అలాగే సంబేపల్లె మండలానికి చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు రాంప్రసాద్(1) హైడ్రోసిఫాలస్ వ్యాధితో బాధపడుతుండడంతో చికిత్స నిమిత్తం సీఎం స్పందించి కలెక్టరును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేయాలని ఆదేశించారు. కలికిరి మండలానికి చెందిన భాగ్యలక్ష్మీ కుమారుడు శశాంక్(6) సెంట్రల్ పాలసీ అనే వ్యాధితో బాధపడుతుండడంతో విషయం తెలిసిన సీఎం సహాయం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంటనే పిల్లల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందించారు. వైద్యశాఖాధికారులు మాట్లాడుతూ పిల్లలకు వీలైనంత ఎక్కువ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చేసిన సహాయానికి సీఎంకు, కలెక్టరుకు పిల్లల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కెఎస్ఆర్ఎంలో వాలీబాల్ ఎంపికలు

కడప, నవంబర్ 9 ప్రభాతవార్త :





కే ఎస్ ఆర్ ఏం ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఫిజికల్ విభాగం వారి ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను నేడు అనగా ఈ నెల 9 వ తేదీన కే ఎస్ ఎన్ అర్ స్పోర్ట్స్ అరెనా క్రీడా మైదానంలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అనంతపురం సెక్రెటరీ స్పోర్ట్స్ ,కౌన్సిల్ జోజి రెడ్డి సమక్షంలో సౌత్ జోన్ మెన్ , ఉమెన్ వాలీ బాల్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన జోజీ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపికైన జట్లను అభినందించారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ తమ కళాశాలలో విశ్వ విద్యాలయం స్థాయిలో వాలీ బాల్ ఎంపికలు నిర్వహించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపికైన మెన్,ఉమెన్ జట్లకు అభినందనలు తెలియజేశారు. కార్యమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి,ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, వంశీ నాయక్ గారు, విద్యార్థినీ విధ్యార్తులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వేంపల్లె, నవంబర్ 9, ప్రభాతవార్త ః



రాష్ట్రాభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కత్తులూరు గ్రామంలో టీడీపీ నాయకులతో కలిసి ఆయన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు గురించి వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి పథం సాధించిందని, ప్రస్తుత వైకాపా పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. ఆర్టీసీబస్సు, విద్యుత్తు ఛార్జిల పెంపుతో సతమతం అవుతున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో నడిచి అన్నివర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, ఎస్సీ నేత రవికుమార్, నాగభూషణం, శ్రీను, మహమ్మద్, శ్రీరామిరెడ్డి, మల్లికార్జున, ఆది, పాల్గొన్నారు.

## బీసీ భవనానికి స్థలం కేటాయించాలి

బద్వేలు అర్బన్, నవంబర్9 ప్రభాతవార్త :



బీసీ భవనానికి స్థలం కేటాయించాలని గురవారం స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ భవన్ నిర్మాణ స్థల సేకరణ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి గురుమూర్తి, రాష్ట్ర కార్యదర్శి గానుగపెంట శ్రీనివాసులు , బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అనిల్‌కుమార్ రాజు, పూలే ఆశయ సాధన సమితి వైస్ చైర్మన్ వజ్రాల వెంకట స్వామి,, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సింగయ్యలు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలు చైతన్యం లేక అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. వారందరినీ చైతన్యం చేసేందుకు, సమావేశాలు నిర్వహించుట కొరకు బద్వేలు పట్టణంలో అనువైన ప్రభుత్వ స్థలం 2 ఎకరాలు కేటాయించేందుకు ప్రజాప్రతినిధులు , రెవెన్యూ శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ ల ద్వారా జిల్లా కలెక్టర్‌తో బద్వేలులో బీసీ భవన నిర్మాణంలో స్థల సేకరణకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రామసుబ్బయ్య, రాజగోపాలయ్య, రమణ, కత్తి బ్రహ్మయ్య , క్రిష్ణయ్య, రొయ్యల క్రిష్ణయ్య, వెంకటరమణ , నాగేంద్ర రాజగోపాల్ నాగార్జున, నాగేంద్ర , శివరామయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భూములు ఇచ్చిన మాకు ఉద్యోగాలు ఇప్పించండి

– ఊరంగా గుంతలమయం రోడ్లు వేయించండి సార్ – సీఎంకు పెద్దరంగాపురం గ్రామస్థుల మొర

పులివెందుల, నవంబర్ 9, ప్రభాతవార్త ః



పులివెందుల అభివృద్ధి కోసం 2009లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భూములు ఇచ్చిన వారికి పాసుపుస్తకానికి ఒక ఉద్యోగం ఇస్తానని, అభివృద్ధి కోసం భూములు ఇవ్వండి నేనున్నానంటూ వైఎస్ఆర్ హామీ ఇవ్వడంతో కోట్లు విలువ చేసే సుమారు 650 ఎకరాలను కేవలం ఎకరాకు రూ.1.40లక్షల చొప్పున రూ.365కోట్లు మాత్రమే ఇచ్చారని, ఏళ్ల గడిచిపోయాయని, నిర్మాణాలు పూర్తయి నా భూములు ఇచ్చిన మాకు ఉద్యోగాలు ఇవ్వకుండా బయట ప్రాంతాల వారికి ఇవ్వడం ఏమిటని పెద్దరంగాపురం గ్రామస్థులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల విచ్చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పెద్ద రంగాపురం గ్రామ పరిధిలోని ఏపీకార్ల్ వద్ద అంతర్జాతీయ స్వామి గురుకుల పాఠశాల భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్థులు సీఎం రావాలి.. మా మొర వినాలి అంటూ నినాదాలు చేయడంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే వచ్చారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు ఆయనకు వివరిస్తూ కోట్లు విలువ చేసే భూములు ఇచ్చాం సార్.. కానీ మా గ్రామస్థులకు భూములు ఇచ్చే సమయంలో ఆనాటి సీఎం దివంగత వైఎస్ఆర్ పాసుపుస్తకానికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పిన హామీని అధికార యంత్రాంగం కానీ, ప్రజాప్రతినిధులు కానీ గాలికి వదిలేశారని, ఇక్కడ పనిచేసే వాళ్లందరూ స్థానికేతరులే ఉన్నారని, భూములు ఇచ్చిన మాకు మాత్రం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, వెంటనే భూములు ఇచ్చిన వారికి ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు ఆయనసానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా మా ఊరు మున్సిపాలిటీలో పేరుకు మొదటిస్థానం లో ఉంది కానీ అభివృద్ధిలో మాత్రం చివరిస్థానంలో ఉందని, గత మూడు ఏళ్ల క్రితం భూగర్భ డ్రైనేజి అంటూ బాగా ఉన్న రోడ్లన్నీ పగలగొట్టారని, తవ్విన గుంతలను కనీసం పూడ్చకుండానే కాంట్రాక్టర్లు వదిలేసి వెళ్లారని, ఎన్నో సార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా, ఎంపీ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని, వర్షం వచ్చిందంటే బురదలో నడిచి వెళ్లాల్సి వస్తుందని తమరైనా త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చి మాకు గుంతల రోడ్డు నుండి ఉపశమనం కలిగించాలని కోరారు. ఇందుకు ఆయన వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. వెన్నపూస విజయలక్ష్మి అను నాకు చెందిన భూమి రచ్చుమర్రిపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 68లో 26సెంట్ల భూమి ఏపీకార్ల్‌కు తీసుకున్నారని, కానీ పరిహారం చెల్లించలేదని మా భూమి మాకు ఇప్పించాలని అడిగినా భూమి ఇవ్వలేదు, పరిహారం ఇవ్వలేదని మాకు న్యాయం చేయండి అని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కలెక్టరుకు సూచించారు. కసనూరుకు చెందిన గోవర్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని సీఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. పలువురు వినతిపత్రాలు అందించారు. వీటిని పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయరామరాజు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, పెద్దరంగాపురం గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమాచారం కోరుతూ ఆర్డీవోకు ఫిర్యాదు

బి.కోడూరు, నవంబర్9 ప్రభాతవార్త :

మండలంలోని తుమ్మలపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాలలో 1990 నుంచి చేనేత కార్మికుల వివరాలు కోరుతూ సెప్టెంరు 25, 2023వ తేదిన ఆర్డీవోకు అర్జీ సమర్పించినట్లు రామసముద్రం నివాసి పాలిశెట్టి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల కొరకు ఆ స్థలం ఎవరి వద్ద ఏ సంవత్సరం కొనుగోలు చేసిన వివరాలు, వర్క్ షెడ్డు ఏ సంవత్సరంలో నిర్మించారనే వివరాలు విస్తీర్ణంతో పాటు సర్వేనెంబరును అందించాలని ఫిర్యాదులో కోరానన్నారు. ఈ వివరాలు తనకు అందేలా ప్రభుత్వ అధికారులు చూడాలన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

రామాపురం, నవంబరు 9, ప్రభాతవార్త:



విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లె మెజిస్ట్రేట్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ ఫైజునిసా అన్నారు. మండలంలోని కస్తూర్బా పాఠశాలలో గురువార జాతీయ న్యాయ సేవా సంస్థ దినోత్సవం పురస్కరించుకొని సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం–1982 బాల్య వివాహాల చట్టం విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి విద్యార్థులు విద్యార్థి దశ నుంచి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఇలాంటి న్యాయవిజ్ఞాన సదస్సులను ఉపయోగించుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్లు సిద్దయ్య, చెన్నకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు శివప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

రాయచోటి, నవంబరు 9, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కడప ఎయిర్ పోర్టు నుంచి రాయచోటి పట్టణంలోని సుద్దల వాండ్లపల్లె రోడ్డు నందు ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు మధ్యాహ్నం చేరుకున్నారు. అనంతరం కార్యక్రమం ముగిసిన వెంటనే కడప విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీఎంకు డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, జిల్లా కలెక్టరు గిరీష పీఎస్, ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి ఆర్డీవో రంగస్వామి తదితరులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలి

– అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:



సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చొరవతో లక్కిరెడ్డిపల్లెలోని అన్ని గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని సీఎం జగన్‌ను ఎమ్మెల్యేతో కలిసి విననవించడం జరిగిందని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు లక్కిరెడ్డిపల్లె వైసీపీ మండల కన్వీనర్ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాయచోటి పర్యటనలో భాగంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం కుమారుడు వివాహ కార్యక్రమానిక హాజరైన సీఎంను హెలీప్యాడ్ వద్ద ఎమ్మెల్యేతో కలిసి సీఎస్ చిన్న, నరసింహారెడ్డితో కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు.

## ప్రభుత్వ సముదాయాల్లో ఇంకుడు గుంతలు

దువ్వూరు, నవంబరు 9, ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో నాలుగు చోట్ల ప్రభుత్వ సముదాయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీవో వసంతకుమార్ తెలిపారు. ఒక్కో ఇంకుడు గుంతకు రూ.60వేలు చొప్పున రూ.2.40లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. దువ్వూరు తహసీల్దారు కార్యాలయం వద్ద, గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, చల్లబసాయిపల్లె హైస్కూలు వద్ద ఇంకుడు గుంతలు తవ్వుతున్నట్లు తెలిపారు. వీటి ద్వారా భవనాలపైన పడిన వర్షపు నీరు ఇంకుడు గుంతలోకి వచ్చేలా ఏర్పాటు చేశామని దీనివల్ల భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. గురువారం ఆయన ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

సంబేపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:



కర్నూలు–చిత్తూరు జాతీయ రహదారిలోని గుట్టపల్లి గ్రామం భట్టావాండ్లపల్లె క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని విశ్వనాథరెడ్డి(40) మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు కడప పట్టణానికి చెందిన విశ్వనాథరెడ్డి గురువారం తన ద్విచక్ర వాహనంలో చిత్తూరు వైపు వెళ్తుండగా బట్టవాండ్లపల్లె క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎంను కలిసిన గాలివీడు మండల కన్వీనర్

గాలివీడు, నవంబర్ 9(ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గాలివీడు మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, మండలంలో పలు అభివృద్ధి కోసం వినతిపత్రం సమర్పించారు. గురువారం రాయచోటి నియోజకవర్గ కేంద్రం పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌ను ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి ఆశీస్సులతో మండల అభివృద్ధికై వినతిపత్రం అందజేశారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

వేంపల్లె, నవంబర్ 9, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి వనజాకుమారి తెలిపారు. పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం, మ్యూజికల్ ఛైర్స్, తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## వార్డు సచివాలయాల్లో సంక్షేమ పథకాల బోర్డు

వై ఏపి నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :

ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో ప్రజలకు మంజూరు చేసిన సంక్షేమ పథకాల వివరాలను ఆయా వార్డు సచివాలయాల్లో బోర్డు ద్వారా వెల్లడించడం జరిగిందని వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విదంగా 1వ వార్డులో 13529 మంది లబ్దిదారులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.45.51కోట్లు నిధులు లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా బటన్‌నొక్కే కార్యక్రమం ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలే కాకుండా రోడ్లు, కాలువలు, మౌళిక వసతుల కల్పనకు కూడా కోట్లాదిరుపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వార్డులో మంచి జరిగి ఉంటేనే జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. వచ్చే 2024 ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగేలా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసే విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, కరీముల్లా, బెబివెల్‌కం చంద్రశేఖర్, నాయకులు రఫి, రమేష్, రామాంజులు, శంకర్‌రెడ్డి, షరీఫ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే రింగ్‌రోడ్డులో వైకాపా జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

## భవిత చిన్నారులకు ట్యాబ్‌ల వితరణ

వేంపల్లె, నవంబర్ 9, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని భవిత కేంద్రంలోని చిన్నారులకు కడప సమగ్ర శిక్ష వారిచే నాగేశ్వరి, రవళి అనే విద్యార్థినులకు పీవో అంబవరం ప్రభాకర్‌రెడ్డి, ఐఈ కోఆర్డినేటరు కేశవరెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటరు రమణ అందించిన ట్యాబ్‌లను ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ పంపిణీ చేశారు. ఐఈఆర్పీ యశోద, సుజీలకు కూడా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అదే విధంగా కడప జిల్లా స్థాయిలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన చందు, విష్ణు, తేజ, అన్వర్‌బాషా, సిద్దిక్, కావ్య, నాగేశ్వరి, రవళి అనే విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్ ఎంఈవో స్టాలిన్ ఐజాక్ అందించారు. అదే విధంగా నడిచేందుకు మద్దతుగా సపోర్ట్ రొటేట్‌ను అహమ్మద్‌కు అందించారు. జిల్లాస్థాయిలో ఆటల పోటీలలో భవిత చిన్నారులు ప్రతిభ చూపించడంతో అభినందనలు తెలిపారు. అదే విధంగా ముున్ముందు కూడా మంచి బహుమతులు పొటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు యశోద, సుజాత, సి.జి.వి.సుజాత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజుకుంటలో జగనన్నే సీఎం ఎందుకు కావాలంటే కార్యక్రమం

ప్రారంభించిన చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఎల్‌వి మోహన్‌రెడ్డి



చిట్వేలి, నవంబరు 9 ప్రభాతవార్త

పాదయాత్రలో ప్రజలు తెలిపిన కష్టాలకు అనుగుణంగా ఎన్నికలు మేనిఫెస్టో రూపొందించి ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతుందని వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాజుకుంట గ్రామంలో జగనన్నే మళ్లీ సిఎం ఎందుకు కావాలన్న కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇరువురు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థకు నాంది పలికి ఇంటివద్దకే సంక్షేమ ఫలాలను వాలంటరీలచే అందిస్తూ అవ్వాతాత మోములో చిరునవ్వు, అక్కాచెల్లెమ్మలకు భరోసా, విద్యాకానుకచే చదువుకు పెద్దపీట ఇలా అన్నివర్గాల వారికి మేలు చేకూరుస్తూ పరిపాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. గిడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాజుకుంట సచివాలయ పరిధిలో 894 మందికి 16 కోట్ల 9 లక్షల 65 వేల రూపాయలు లబ్ది చేకూరిందని అన్నారు. వైసిపి పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి చేకూరిన లబ్దిని వివరించేందుకు రసీదు బుక్కులను వాలంటరీలకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల డిసిసి బ్యాంకు అధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి, రమణారెడ్డి, రాష్ట్ర కనీస వేతన సవరణ చట్టం, అడ్వైజరి బోర్డుమెంబర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, స్థానిక వైసిపి నాయకులు మాదినేని కనకరాజు, లోకేష్, నారాయణ, వి.సుబ్బరాయుడు, మల్లి, సర్పంచ్‌లు ఈశ్వరయ్య, ప్రభాకర్, ఎంపిడిఒ శివరామిరెడ్డి, ఇఒపిఆర్‌డి శివకుమార్, బూత్ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు, సంక్షేమ కన్వీనర్లు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రఖ్యాతిని సంపాదించండి

హెచ్‌ఎంఎం హైస్కూల్ కరస్పాండెంట్



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో ఖ్యాతిని సంపాదించాలని హెచ్‌ఎంఎం హైస్కూల్ కరస్పాండెంట్ కెఎం దేవసుందరం అన్నారు. గురువారం ఉమ్మడి జిల్లాల అండర్–14 కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి అరుణకుమారి, హెచ్‌ఎంఎం హైస్కూల్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్‌రాజుల ఆధ్వర్యంలో ఎస్‌జిఎఫ్ కన్వీనర్ దేవిడ్ ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18, 19, 20 తేదీల్లో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలను చిట్వేలిలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా ప్రతిఒక్క విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేయాలని వారు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు ప్రత్యేకంగా పలు క్రీడల్లో విజయావకాశాలను కల్పిస్తామని అన్నారు. క్రీడలతో అంతర్జాతీయ ఖ్యాతిని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జాషువా, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు భాస్కర్, సర్పంచ్ శివయ్య, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, రమేష్, నాగేంద్ర, మహేశ్వర్‌రెడ్డి, కొప్పల శంకరయ్య, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పట్ల అప్రమత్తత అవసరం

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్సి బాలికల హాస్టల్ నందు రైల్వేకోడూరు సిడిపిఒ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు ఆడవారికి, 21 సంవత్స రాలు మగవారికి కలిగి ఉండి తల్లిదండ్రుల ఒప్పందంతో వివాహాలను జరిపితే పూర్తిస్థాయిలో చేసుకున్నవారికి ఎంతో ఆరోగ్యవంతంగా రుగ్మతలకు గురికాకుండా ఉండేందుకు అవకాశాలు ఉన్నాయని సిడిపిఒతో పాటు ఎసిడిపిఒ సరళాదేవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు రైల్వేకోడూరువారు, హాస్టల్‌వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన ఆకేపాటి, కొరముట్ల, విక్రమ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 9 ప్రభాతవార్త



రాయచోటి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంప్రెడా మైనింగ్ ఎండి ఆకేపాటి విక్రమ్‌రెడ్డిలు గురువారం కలిశారు. రైల్వేకోడూరు సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. బెరైటీస్ కార్యకలాపాలను విక్రమ్‌రెడ్డి సిఎంకు వివరించారు. జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి విక్రమ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.

సిఎంను కలిసిన మదన్‌రెడ్డి

వీరబల్లె మండలంలో పలు సమస్యలను పరిష్కరించాలని గాలివీటి విజయ భాస్కర్‌రెడ్డి, గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, మదన్‌రెడ్డిలు సిఎంకు వినతిపత్రం అందజేశారు. పలు రోడ్ల సమస్యలను వివరించారు. షికారుపాలెం తండావాసుల భూ సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించాలని సిఎంకు వారు వినతిపత్రం అందజేశారు.

## జాతీయ న్యాయసేవా దినోత్సవం జరుపుకోవాలి

అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎన్ గాయత్రి



పీలేరు, నవంబరు 09 ప్రభాతవార్తః

స్థానిక మదనపల్లె మార్గంలోని ప్రభుత్వ స్కూల్ నందు గురువారం జాతీయ న్యాయసేవా దినోత్సవం జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎన్ గాయత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్జిగారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వారికి, మహిళలకు అనేక విధాలుగా న్యాయసేవలు, ప్రతి ఒక్కరికి చేరే ఉద్దేశ్యంతోనే ఈజాతీయ న్యాయసేవా దినోత్సవం రోజు ప్రతి ఒక్కరు జరుపుకోవాలని రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి మండలాల నుంచి గ్రామాల వరకు ప్రతి ఒక్క మానవునికి న్యాయసేవలు చేరడానికి దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్కరికి తెలియజేయడం ఏమనగా పిల్లలు చదువుకున్న రోజుల నుంచి పైస్థాయి వెళ్లే వరకు ప్రతి ఒక్కరికి న్యాయ అవగాహన ఉండాలని తమరి ద్వారా చదువు రాని వారికి కూడా చేరేవిధంగా తీసుకెళ్లాలని అలా చేయడం వల్ల ప్రతి ఒక్కరికి న్యాయ విలువలు తెలుస్తుందని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వారికి మన న్యాయసేవ ద్వారా ఉచితంగా న్యాయం అందించడం ద్వారా న్యాయవాధులను నియమించడం ఇలా అనేక విధాలుగా ప్రజలకి చేరడానికి దీని యొక్క ముఖ్య ఉద్దేశం. లీగల్ సర్వీసెస్‌లో ప్రతి ఒక్కరికి ఉచితంగా న్యాయం అందించడం ఇలా అనేక విధాలుగా ప్రజలకు చేరే విధంగా న్యాయసేవలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే డిసెంబరు 9వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెనాలి రామసుబ్రమణ్యం, షౌకత్‌అలీ, న్యాయవాధులు, ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం నటరాజన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబంకు లబ్ది

ఎమ్మెల్యే చింతల

కలకడ, నవంబరు 9 ప్రబాతవార్తః



వైఎస్సార్ చేపట్టిన పథకాలతో ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం నడిమిచెర్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు ఇతర కులాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవిరవి కుమార్, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

## రాజంపేట ఆర్‌యుబి అప్రోచర్‌రెడ్డి సమస్య పరిష్కారానికి సిఎం హామీ

సిఎంకు వినతిపత్రం అందజేసిన పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 9 ప్రభాతవార్త



రాజంపేట రైల్వే అండర్‌బ్రిడిజ అప్రోచ్‌రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. గురువారం రాయచోటి పర్యటనకు వచ్చిన సిఎంను రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివా సులరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డితో పాటు కలిశారు. రైల్వే అండర్‌బ్రిడ్జి పూర్తయి మూడేళ్లు అయ్యిందని, అయితే ప్రజలకు పనికిరాకుండా పోయింద న్నారు. రైల్వే అండర్‌బ్రిడ్జి ఇరువైపులా ఆర్ అండ్ బి అప్రోచ్‌రోడ్డును వేయలేదని సిఎంకు పోలా శ్రీనివాసులరెడ్డి వివరించారు. దీనివల్ల 10 వేల మంది ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని సిఎంకు ఆవేదనతో చెబుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు రైల్వేశాఖ బ్రిడ్జి నిర్మిం చినా రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు వేయలేకపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నా యని ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఆర్ అండ్ బి అప్రోచ్‌రోడ్డు నిర్మించేలా ఆదేశాలు ఇవ్వాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. సిఎం స్పందించి కార్యద ర్శి ధనుంజయ్యరెడ్డికి ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఆర్ అండ్ బి ఎఇ వివరణ

రాజంపేట రైల్వే అండర్‌బ్రిడ్జి పనులను చేపట్టేందుకు 2.50 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ రత్నకుమారి తెలిపారు.

## వైసీపీ హయాంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత

మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి



బద్వేలు అర్బన్, నవంబర్9 ప్రభాతవార్త :

వైసీపీ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలలో 99.5 శాతం అమలు చేశారని, మున్సిపల్ వైసీపీ అధ్యక్షులు గుర్రంపాటి సుందరరామిరెడ్డి, కన్వీనర్ ఈగ ఎద్దారెడ్డిలు అన్నార. గురువారం ఆంధ్రాకు సీఎం జగన్ ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయనగర్ సచివాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి , కన్వీనర్ యద్దారెడ్డిల అధ్యక్షత న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన మామీలలో 99.5 శాతం అమలు చేసి ఇచ్చినమాటకు కట్టుబడిన ప్రభుత్వంగా నిలిచారన్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటికీ ఆర్థికంగా ఉన్నా కూడా మేనిఫెస్టోలో హామీలను చెప్పిన సమయానికి ముందే పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలకు సచివాలయ వ్యవస్త ద్వారా ప్రజల ముంగిటకు తీసుకుపోవడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకు , కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఇచ్చి ప్రజల ఆధరాభిమానాలు పొందారన్నారు. మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని , ఆంధ్రప్రదేశ్‌లో 62 శాతం జనాభా జీవిస్తున్నారని 2019లో చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్దిలో 27వ స్థానంలో ఉండేదన్నారు. అదే నేడు జగన్ పాలనలో 8.2 శాతం వృద్ధిరేటో దేశంలో 6వ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ముఖ్యంగా బద్వేలు మున్సిపాలిటీ అభివద్ది అన్ని విధానాలుగా వైసీపీ పాలనలో జరిగిందన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గోపాల స్వామి, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ మాలే రామచంద్రారెడ్డి, శివాలయం ట్రస్టుబోర్డు ఛైర్మన్ మడకల రఘురామిరెడ్డి, శింగసాని శివయ్య, బంగారు శ్రీనయ్య, కాంట్రాక్టర్ రమణారెడ్డి, సరిటాల మౌలాలితో పాటు పలువురు వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని హెచ్‌ఎంఎం హైస్కూల్లో వైఎస్ఆర్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా దాదాపు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా అర్హులైన విద్యార్థులకు కళ్లద్దాలను ఎంపిడిఒ, జడ్‌పిటిసి, కరస్పాండెంట్‌ల ఆధ్వర్యంలో వైభవంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలిచెర్ల ఓబులేశు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ కంటివెలుగు ఎంతోమంది నిరుపేదలకు కంటివైద్య పరీక్షల ద్వారా అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ కంటివెలుగు ఎంతోమందికి ఉపయోగపడిందని అన్నారు.